Truth of News
సూర్య వాస్తవం
http://www.suryavastavam.in
రాయలసీమ జిల్లాలు
శుక్రవారం | 19 జూలై 2024 | పేజీలు 8

# నాశిరకం నారు వల్ల నష్టపోయిన రైతులకు పరిహారం ఇవ్వాలి

**-నాశిరకం నారు అమ్మిన నర్సరీ యజమానులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి**

**-జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా**



**అన్నమయ్య సూర్యవాస్తవం:** ఆంధ్రప్రదేశ్ కౌలురైతుల సంఘం ప్రధాన కార్యదర్శి పిజమలయ్య రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం ఆంధ్రప్రదేశ్ కౌలు రైతుల సంఘం ఆంధ్రప్రదేశ్ రైతుల సంఘం ఆధ్వర్యంలో పీలేరు నియోజకవర్గంలోని కలికిరి, వాయల్పాడు,కలకడ, గుర్రం కొండ మండలాల్లో నకిలీ విత్తనాలు కారణంగా పూర్తిగా నష్టపోయిన బొప్పాయి రైతులను ఆదుకోవాలి కోరుతూ జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించి అనంతరం జిల్లా జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఏపీ కౌలు రైతుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.జములయ్య, ఏపీ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి

మిగతా 2లో

# అంబరాన్నంటిన గూగూడు కుళ్లాయిస్వామి బ్రహ్మోత్సవాలు

**-గూగూడు కుళ్లాయి స్వామి అగ్నిగుండ ప్రవేశాన్ని తిలకించి తరించిపోయిన భక్తులు**

వివరాలు 2లో







# అనంత ఎస్పీగా మురళీకృష్ణ

**-అనకాపల్లి నుంచి అనంతపురానికి బదిలీ**

**-గంజాయి నియంత్రణపై గట్టి చర్యలు**

**-మహిళలు జరిగే నేరాల నియంత్రణపై దృష్టి**

**అనంతపురం క్రైం (సూర్య వాస్తవం):** అనంతపురం జిల్లా నూతన ఎస్పీగా కె.వి.మురళీకృష్ణ ఈ రోజు జిల్లా పోలీసు కార్యాలయంలోని తన ఛేంబర్లో పదవీ బాధ్యతలు చేపట్టారు. ఈసందర్భంగా మీడియాతో మాట్లాడుతూ అనకాపల్లి ఎస్పీగా 15 నెలలు పనిచేశాననీ అక్కడ ఎన్నికలు ప్రశాంతంగా ముగిసేలా పటిష్ట చర్యలు చేపట్టామన్నారు. సాధారణ బదిలీలలో భాగంగా అనంతపురం జిల్లా ఎస్పీగా నియమించారనీ తెలిపారు. ప్రతిష్టాత్మకమైన అనంతపురం జిల్లా ఎస్పీగా బాధ్యతలు తీసుకోవడం ఆనందంగా ఉందన్నారు. ఈ జిల్లా ఎస్పీగా నాకు అవకాశమిచ్చిన గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి కి, ఉప ముఖ్యమంత్రికి, రాష్ట్ర డిజిపికి ధన్యవాదాలు తెలిపారు. ప్రభుత్వ ప్రాధాన్యతలలో ఒకటైన బేసిక్ పోలీసింగ్ లో భాగమైన అంశాలపై దృష్టిపెడతామన్నారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక పట్ల ప్రత్యేక చొరవ చూపి ప్రజలకు మరింత

మిగతా 4లో



# అధ్వాన్నంగా ఎస్‌బిఐ ఎటిఎంలు

**పోరుమామిళ్ల సూర్య వాస్తవం :** పోరుమామిళ్ల పట్టణంలోని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఎటిఎం లు శిథిలావస్థలో ఉన్నాయని వినియోదారులు వాపోతున్నారు. పోరుమామిళ్లలో స్టేట్ బ్యాంక్ రంగసముద్రం బ్రాంచ్ లో మూడు ఏటీఎం మెషిన్లు ఉండగా ఒకటి మాత్రమే పని చేస్తుందని, ప్రభుత్వ ఆసుపత్రి ఎదురుగా ఉన్న ఏటీఎంలో ఏసీలు పనిచేయవు డోర్లు ఊడిపోయినాయి, మిషన్ కు అనుసంధానం చేసిన వైర్లు అన్ని వేలాడుతూ కనిపిస్తున్నాయి. ఏటీఎం మిషన్ ఎప్పుడు పని చేస్తుందో ఎప్పుడు ఆగిపోతుందో అర్థం కాని పరిస్థితి ఉంది. మరొక ఏటీఎం అంబేద్కర్ సర్కిల్ పెట్రోల్ బంకు సమీపంలో ఉంది. ఇందులో రెండు మిషన్లు ఒకటి పని చేస్తే మరొకటి పనిచేయదు. రెండు పని చేస్తే ఒక దాంట్లో క్యాష్ ఉండదు. పోరుమామిళ్ల పట్టణము దాదాపు నాలుగు మండలాలకి కేంద్రం కావడం వలన అనేక అవసరాల కోసం నాలుగు మండలాల్లో ప్రజలు ఈ ఏటీఎం ల మీదనే ఆధారపడి వ్యాపార లావాదేవిలకు వస్తుంటారు.మరి ఎస్బిఐ ఏటీఎం నిర్వహణ వ్యవస్థ ఎందుకింత నిర్వీర్యం అయిపోయిందని ప్రజలుఆవేదన చెందుతున్నారు. ఖాతాదారులందరి నుండి ఎస్బిఐ నిర్వహణ నిమిత్తం తమ అకౌంట్లో నుండి క్యాష్ ని కట్ చేసుకుంటున్నారు కదా ఇలాంటి ఏటిఎంఏ వ్యవస్థ నిర్వాహనకేనా అని బహిరంగంగా మాట్లాడుకుంటున్నారు. ఇప్పటికైనా మరమ్మతులు చేసి,ఏటీఎంలు సమర్థవంతంగా పనిచేసేలా చూడాలని ఎస్బిఐ ఖాతాదారులు కోరుకుంటున్నారు కోరుకుంటున్నారు.



## సాయిబాబా దేవాలయంలో ప్రత్యేక పూజలు



**పామిడి సూర్య వాస్తవం:** పామిడి పట్టణంలోపెన్నా నది ఒడ్డున. ఉన్నటువంటి.శిరిడి సాయిబాబా దేవాలయంలో గురువారం ప్రత్యేక పూజలు చేసి స్వామి వారిని పలు రకాల పూలతో అలంకరించారు..ఆలయ ప్రధాన అర్చకుడు మరియు కమిటీ సభ్యులు మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాల నుండి శిరిడి సాయిబాబా దేవాలయానికి వచ్చే భక్తులకు కమిటీ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం కూడా నిర్వహిస్తారు ఈనెల 21వ తారీకు గురుపూర్ణిమ రోజు దేవాలయంలో భజన.బృందం వారితో ప్రత్యేక భజనలు అనేక సాంస్కృతి కార్యక్రమాలు చేస్తూ ఉండటమే గాక వచ్చిన భక్తాదుల కోసం అన్నదానం.కార్యక్రమం ఆలయ.కమిటీ. భక్తాదుల ఆధ్వర్యంలో నిర్వహిస్తామనిసభ్యులు తెలియజేశారు

## సిసి రోడ్డు నిర్మాణానికి భూమిపూజ



**రైల్వే కోడూరు, సూర్య వాస్తవం:** నియోజకవర్గం ఓబులవారిపల్లి మండలంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నందు సిమెంటు రోడ్డు నిర్మాణానికి గురువారం రైల్వే కోడూరు శాసన సభ్యులు అరవ శ్రీధర్ భూమి పూజను నిర్వహించారు.ఈ సీ సీ రోడ్డు నిర్మాణానికి 12 లక్షల రూపాయలు, గ్రౌండ్ లెవెలింగ్ కు 2 లక్షల రూపాయిలు,స్టేజి కి నల్ల బండలు 3 లక్షల రూపాయలు , స్టేజి రేకులు 2 లక్షల రూపాయిలు వ్యయంతో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టామని రైల్వే కోడూరు శాసన సభ్యులు అరవ శ్రీధర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో రైల్వే కోడూరు తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి ముక్కా రూపానంద రెడ్డి సతీమణి ముక్కా వరలక్ష్మి , జూనియర్ కళాశాల యాజమాన్యం, తల్లెం వెంకటరమణారెడ్డి తిరిపాలు కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## వైసిపి అవినీతి అక్రమాలపై విచారణ జరపాలి




**అనంతపురంటౌన్ సూర్య వాస్తవం:** నగరపాలికలో జరిగిన అవినీతి అక్రమాలపై విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ జిల్లా కలెక్టర్ కోరారు. నగర నగర పాలికలో జరిగిన అవినీతి అక్రమాలపై ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ కలెక్టర్ వినోద్ కుమార్ కు కలసి వినతి పత్రం అందించారు. ఎన్టీఆర్ మార్గం పరిధిలో 50 సెంట్ల స్థలం పదేళ్లుగా పెండింగ్లో ఉందని, అలాగే సెంట్రల్ పార్క్ స్థలాన్ని వైకాపా నాయకులు ఆక్రమించారని వివరించారు. నగరపాలిక పరిధిలో జరిగిన అవినీతి అక్రమాలపై వైకాపా కార్పోరేటర్లే కౌన్సిల్ సమావేశంలో చెబుతున్నారని తెలిపారు. డంపింగ్ యార్డ్ లోనూ అక్రమంగా బిల్లులు చేసుకున్నారని ఆరోపించారు. దీనిపై జిల్లా కలెక్టర్ కమిటీ వేసి విచారణ జరిపి అవినీతి అక్రమాలకు బాధ్యులైన వారిపై చర్యలు తీసుకోవాలని కోరినట్లు చెప్పారు.

## జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కలిసికట్టుగా ముందుకు

### -కుప్పం ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు రాజు

**కుప్పం, సూర్య వాస్తవం:** కుప్పం నియోజకవర్గ పరిధిలో జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కలిసికట్టుగా ముందుకు సాగాలని కుప్పం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఎస్ఎం.రాజు, ప్రధాన కార్యదర్శి అస్గర్ పేర్కొన్నారు. కుప్పం ప్రెస్ క్లబ్ నూతన భవనంలో పూజా కార్యక్రమాలు నిర్వహించిన అనంతరం జర్నలిస్టులు సమావేశం అయ్యారు. ప్రధానంగా హౌసింగ్, జర్నలిస్ట్ కుటుంబాలకు వైద్య సేవలు, వారి పిల్లలకు ప్రైవేట్ విద్యా సంస్థల్లో రాయితీలు, హెల్త్ ఇన్సూరెన్స్ తదితర వాటిపై ఈ సందర్భంగా చర్చించారు. అతి త్వరలో జర్నలిస్టులందరికీ హౌసింగ్ వచ్చే విధంగా కృషి చేస్తామని వారు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కుప్పం నియోజకవర్గ పరిధిలోని పాత్రికేయులు పాల్గొన్నారు.




## అంబరాన్నంటిన గూగూడు కుల్లాయి స్వామి బ్రహ్మోత్సవాలు

**నార్పల సూర్య వాస్తవం:** మహిమాన్వితుడు గూగూడు కుల్లాయి స్వామి బ్రహ్మోత్సవాలు అంబరాన్నంటాయి. గూగూడు కుల్లాయి స్వామి బ్రహ్మోత్సవాలు ఈనెల 7న అట్టహసంగా ప్రారంభమయ్యాయి. ప్రజల ఆరాధ్య దైవము కుల్లాయి స్వామి జలధి కార్యక్రమం బుదవారం కన్నుల పండువగా జరిగింది. స్వామి వారు లభ్యమైనటువంటి తిరుమల కొండన్న వంశీయులు వెంకటరెడ్డి, రామిరెడ్డి స్వామి వాహన కర్తలుగా అగ్నిగుండం ముందు ప్రధాన అర్చకులు హుస్సేనప్ప, షాకీర్ చక్కెర చదివింపులు చేయించి గ్రామోత్సవం కు సిద్ధం చేశారు.జిల్లా నలుమూలల నుంచే కాకుండా రాయలసీమ జిల్లాలైన కడప ,చిత్తూరు, కర్నూలు ,కర్ణాటక ,తమిళనాడు ,తెలంగాణ ,గోవా మహారాష్ట్ర ప్రాంతాల నుంచి భక్తులు గూగూడు చేరుకొన్నారు. ఆలయ పరిసర ప్రాంతాలలో భక్తుల కోర్కెలు తీర్చేటి కోనేటి రాయుడు గోవింద నామ స్మరణ మధ్య కుల్లాయి స్వామి గ్రామోత్సవం కు బయలుదేరారు. భక్తులు కుల్లాయి స్వామి గోవిందా అంటూ ఏడాదికాలంగా ఎదురు చూసిన భక్తులకు మహిమాన్విత కుల్లాయి స్వామి మనుషుల మధ్య తేజవంతమైన కాంతులను వెదజల్లుతూ మొక్కుబడి ఉన్న భక్తులకు తానే దిక్కు అంటూ కనులారాగా తన తేజవంతమైన రూపాన్ని భక్తులు చూసే అవకాశం కలిగింది.మొదట స్వామి వారు రెడ్డి వీధి ,స్నాన వాటిక, గంగనపల్లి రోడ్డు, వడ్డే వీధి, బోయ వీధి ,దళితుల వీధుల గుండా స్వామి గ్రామోత్సవము అంగరంగ వైభవంగా జరిగింది. స్వామి బుధవారం ఉదయం 6:30 గంటలకు అగ్నిగుండం ప్రవేశం జరిగింది. ఈ ఘట్టాన్ని తిలకించడానికి మేడలు మిద్దెలు పైన భక్తులతో కిటకిటలాడాయి.అగ్నిగుండం చుట్టూ పోలీసులు మొద్దు తుంగలను మోసే భక్తులు ఎంత కట్టడి చేసిన భక్తుల తోపులాట అధికమైంది.దీంతో పోలీసులు భక్తులును శ్రు సుతిమెత్తగా పోలీస్ స్టైల్ లో వారిని నియంత్రణ చేయాల్సి వచ్చింది. అనంతరం కుల్లాయి స్వామి అగ్నిగుండం ప్రవేశం కంటే ముందు ఆలయ ప్రధాన అర్చకులు హుస్సేనప్ప అగ్నిగుండానికి ప్రత్యేక తీర్థాన్ని చల్లేసి సిద్ధం చేయగా ప్రధాన అర్చకుల కుమారుడు షాకీర్ చక్కెర చదివింపులు చేసి మొదటగా అగ్నిగుండం ప్రవేశం చేశారు. అనంతరం కుల్లాయిస్వామి దేవుడి తో పాటు ఇతర పీర్ల దేవుళ్లను కూడా అగ్నిగుండ ప్రవేశం చేయించారు. అనంతరం కుల్లా స్వామి గుడి ప్రవేశం చేసిన అనంతరం కుళాయి స్వామితో పాటు ఇతర పీర్ల దేవుళ్ళను శ్వేత వస్త్రంతో మూసివేశారు. కుల్లాయి స్వామికి ముక్కు బడి ఉండే ఫకీరు మాల ధరించిన వారు కందూరు పేరుతో మకానం ముందు చుట్టూరా జంతుబలి, కోళ్లు బలి ఇచ్చారు. మధ్యాహ్నం 3 గంటలకు మరొక్కసారి కుల్లాయ స్వామి అగ్నిగుండం ప్రవేశం చేసి, గ్రామోత్సవంతో జలధి కార్యక్రమం ప్రారంభమైంది. గూగూడులోని అన్ని విధులు గుండా గ్రామోత్సవం నిర్వహించి గ్రామానికి దక్షిణ ప్రాంతంలోని భావి వద్ద కుల్లాయి స్వామి జలధి కార్యక్రమం జరిగింది. అనంతరం స్వామి యొక్క నగీషాలు, వెండి బంగారు ఆభరణాలు తో మఖానం చేరుకొని కుల్లాయి స్వామి ప్రతిమ భద్రపరిచారు.ఈనెల 19న స్వామివారి చివరి దర్శనము గూగూడు మఖానంలో 6 గంటలకు చేయించడంతో కుల్లాయి స్వామి బ్రహ్మోత్సవాలు ముగుస్తాయి.బ్రహ్మోత్సవాల సందర్భంగా ఏర్పాటుచేసిన వివిధ రకాల తినుబండారాల అంగళ్లు ,జాయింట్ వీల్, డిస్క డాన్స్, ఉయ్యాల చిన్నారుల జలక్రీడ తదితర ఆట వస్తువులలో భక్తాదులు బాగా ఆకట్టుకున్నాయి.కొద్దిమంది మద్యం రాయుళ్లు మద్యం మత్తుతో మందేయి సిందే అంటూ ఆనంద కేరింతలతో మునిగిపోయారు.ఈ కార్యక్రమంలో ఆలయ కార్య నిర్వహణ అధికారిని సాకేతపురం శోభారాణి, సర్పంచ్ రమణకుమారి శివయ్య ,ఎంపీటీసీ రాజారెడ్డి, మండల కో ఆప్షన్ సభ్యురాలుసాభిరాభి, గ్రామ పెద్దలు చికెన్ ఓబులేసు,మాజీ అలయచైర్మన్ రాజన్న ,డీలర్ రాజన్న, జాఫర్,రాజన్న,ఇమామ్ హుస్సేన్,చిన్న కుల్లాయప్ప, లింగమయ్య తదితరులు పాల్గొన్నారు.

---

## నాశిరకం నారు వల్ల నష్టపోయిన రైతులకు పరిహారం ఇవ్వాలి

**(మొదటి పేజీ తరువాయి)**వంగిమళ్ళ రంగారెడ్డి మాట్లాడుతూ అన్నమయ్య జిల్లాలోని పీలేరు నియోజకవర్గం కలికిరి, వాయల్పాడు, గుర్రంకొండ తదితర మండలాల్లో 200 ఎకరాల్లో 100 మందికౌలురైతులు మదనపల్లిలో శేఖర్ రెడ్డి నర్సరీ నుంచి, కలికిరిలో ఎల్లారెడ్డి నర్సరీ, రాజన్న నర్సరీల నుండి బొప్పాయి మొక్క రూ11 రూపాయల నుండి 12 రూపాయల చొప్పున కొనుగోలు చేసి బొప్పాయి సాగు చేశారని ఒక్కొక్క ఎకరానికి 1000 మొక్కలు నాటారని ఎకరానికి రెండు లక్షల రూపాయలు పైగా పెట్టుబడి పెట్టారన్నారు. బొప్పాయి సాగు చేసిన వారందరూ చిన్న,సన్న కారు కౌలు రైతులేనని అన్నారు. ఎకరానికి రూ. 35 వేల నుండి 40,000 వరకు లీజు చెల్లించి సాగు చేశారని అన్ని రకాల సస్యరక్షణ చర్యలు కూడా తీసుకున్నారని ఐనప్పటికీ సరైన దిగుబడి రాక తీవ్రంగా దెబ్బతిన్నారన్నారు.7నెలల తర్వాత సాధారణంగా బొప్పాయి పంట చేతికి వస్తుంది.కానీ ఐదు నుంచి ఆరు అడుగులు ఎత్తు పెరగాల్సిన బొప్పాయి మొక్క ఎనిమిది అడుగులు దాకా పెరిగింది. ఎకరానికి 60 నుంచి 70 టన్నులు రావాల్సి ఉండగా సుమారు టన్ను కాయలు కూడా వచ్చే పరిస్థితి లేదన్నారు.రైతులందరూ తన అనుభవాల నుంచి చెప్పేది ఏంటంటే నారు నాసిరకంగా ఉండటం వల్ల నాణ్యతలేదని సైజు పెరగడం లేదని మొత్తంగా దిగుబడి పూర్తిగా తగ్గిపోయిందని కౌలురైతుల తమ ఆవేదనను వ్యక్తం చేశాన్నారు.నూటికి రెండు రూపాయలు చొప్పున వడ్డీకి తీసుకువచ్చి లక్షలాది రూపాయలు పెట్టుబడి పెట్టిన బొప్పాయి రైతులకి కన్నీరే మిగిలిందని ఏమి చేయాలో దిక్కుతోచని పరిస్థితి ఏర్పడిందనన్నారు. ఎంతో నష్టం జరిగినప్పటికి ఉద్యానవన శాఖ,వ్యవసాయ శాఖఅధికారులు కనీసం పరిశీలించిన పరిస్థితి కూడా లేదన్నారు.రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే స్పందించి వ్యవసాయ, ఉద్యాన, రెవెన్యూశాఖ అధికారులు గ్రామాల్లో పర్యటించి బొప్పాయి తోటలను పరిశీలించాలన్నారు. నాశిరకం నారు వల్ల నష్టపోయిన పత్తి కౌలురైతుకు ఎకరానికి రెండు లక్షల రూపాయలు చొప్పున నర్సరీ యాజమాన్యం నష్ట చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని,ఎల్లారెడ్డి నర్సరీ, శేఖర్ రెడ్డినర్సరీ ,రాజన్న నర్సరీ యజమానులపై కేసులు పెట్టి తక్షణమే అరెస్ట్ చేయాలని రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు అదేవిధంగా అనుమతి లేని నర్సరీలను నడుపుతున్న నర్సీలను నడుపుతున్న వారిపై కఠినచర్యలు చేపట్టాలని కోరారు రాష్ట్ర ప్రభుత్వమే బొప్పాయి సాగు రైతులను ప్రోత్సహించడానికి నర్సరీలను ఏర్పాటు చేసి నాణ్యత కలిగిన బొప్పాయి నారును రైతులు అందరికి అందించాలని కోరారు. బొప్పాయి సాగులో కౌలు రైతులే 99% ఉన్నందున వారందరికీ కౌలు గుర్తింపు కార్డులు జారీ చేయాలని, ఎకరానికి లక్ష రూపాయలు చొప్పున పంట పంట రుణాలు ఇవ్వాలని, బొప్పాయి పంటలకు పునద్దరించిన వాతావరణ పంటల భీమా పథకంలో చేర్చాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ, కోశాధికారి సలీం భాష పీలేరు నియోజకవర్గ కార్యదర్శి నరసింహులు ,బొప్పాయి సాగు రైతుల నాయకులు కె. రామకృష్ణ,వి వెంకటరమణ, పి. వేణుగోపాల్, పి అనిల్ డ్రిప్ రమణ, వి. రామమూర్తి, ఎం. గంగరాజు, జి. శ్రీనివాసులు ఎన్. సత్యం, కే గంగిరెడ్డి యాదవ్ పాల్గొన్నారు.

## నిర్లక్ష్యంతో ప్రాణాలు పోగొట్టుకోకండి : పత్తికొండ జడ్జ్ ఎం.ఎస్ భారతి

### -హెల్మెట్ వాడుకపై ప్రజల్లో అవగాహన కార్యక్రమం

**పత్తికొండ టౌన్ (సూర్య వాస్తవం):** పత్తికొండలో గురువారం నాడు హెల్మెట్ వినియోగం పై పత్తికొండ జడ్జ్ ఎమ్మెస్ భారతి అవగాహన కార్యక్రమం నిర్వహించారు .ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి వాహనదారుడు తప్పనిసరిగా రహదారి భద్రత నియమాలు పాటించాలని ముఖ్యంగా ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించిన యెడల ప్రమాదం సమయంలో ప్రాణాపాయం నుండి రక్షింపబడతారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు సూరజ్ ,మధుబాబు ,అశోక్, సీనియర్ న్యాయవాది ఎల్లారెడ్డి ,కృష్ణయ్య, బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ రంగస్వామి ,లాయర్లు మహేష్, నరసింహులు, దామోదరచారి, ఎస్సై వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



# హెడ్ కానిస్టేబుల్ తల పగలగొట్టిన బెంగాల్ వాసి

### -అక్కడికక్కడే కుప్పకూలిన హెడ్ కానిస్టేబుల్ దాసు

### -పరిస్థితి విషమం - తిరుపతి జిల్లా గూడూరులో దారుణం



**అమరావతి ప్రత్యేక ప్రతినిధి (సూర్య వాస్తవం):**గూడూరులోని సాధుపేట సెంటర్లో గూడూరు రూరల్ పోలీస్ స్టేషన్లో హెడ్ కానిస్టేబుల్ గా పనిచేస్తున్న దాసు, మరో కానిస్టేబుల్ టీ తాగేందుకు బైకు ఆ దిగి నడిచి దుకాణంలోపలికి వస్తుండగా వెనక వైపు నుండి హఠాత్తుగా వచ్చిన లల్తూ కలిండి అనే పశ్చిమ బెంగాల్ కు చెందిన 24 ఏళ్ల ఉన్మాది హెడ్ కానిస్టేబుల్ దాసును కర్రతో తలవెనక వైపు కొట్టడంతో తలకు తీవ్ర ఘాయమై అక్కడికక్కడే కుప్పకూలిపోయాడు. ఇది చూసి వెంటనే స్పందించిన పక్కనే ఉన్న కానిస్టేబుల్ స్థానికులు నిందితుడిని పట్టుకొని ఒకటవ పట్టణ పోలీస్ స్టేషన్ కు తరలించారు. పోలీసులు ప్రాథమిక విచారణ చేపట్టగా నిందితుడు లల్తూ కలిండి పోలీస్ యూనిఫాం చూస్తే సైకోలా మారిపోతాడని తెలిసి పోలీసులు అవాకయ్యారు. కానిస్టేబుల్ పై జరిగిన దాడి ఘటన మొత్తం అక్కడ ఉన్న సీసీ కెమరా రికార్డులో నమోదయింది.

## పోలీసుల కళ్ళుగప్పి రిమాండ్ ఖైదీ పరార్



**అనంతపురం క్రైం (సూర్య వాస్తవం):** విశాఖ నుంచి అనంతపురం తీసుకొస్తున్న రిమాండ్ ఖైదీ నరేశ్ పోలీసుల కళ్లుగప్పి పరారయ్యాడు. రైలులో తీసుకొస్తుండగా బుధవారం రాత్రి 11 గంటల సమయంలో ప్రకాశం జిల్లా మార్కాపురం వద్ద తప్పించుకున్నాడు.నరేశ్ స్వస్థలం అనంతపురం జిల్లా గుత్తి మండలం టి.కొత్తపల్లి. గంజాయి రవాణా కేసులో అతడు పోలీసులకు పట్టుబడ్డాడు. అతడిపై గుత్తి, గుంతకల్లు, ముంబయిలోని పోలీసు స్టేషన్లలో గంజాయి, చోరీ కేసులు నమోదయ్యాయి. ఈ కేసుల్లో విశాఖపట్నం సబ్ జైలులో రిమాండ్ ఖైదీగా ఉన్నాడు. తప్పించుకున్న నరేశ్ కోసం పోలీసులు తీవ్రంగా గాలిస్తున్నారు.

## కుష్ఠువ్యాధి లక్షణాలుంటే సర్వేలో తెలపాలి



**ప్రొద్దుటూరు, (సూర్య వాస్తవం):** కుష్ఠువ్యాధి లక్షణాలుంటే సర్వేలో తెలపాలని వైద్యాధికారి డాక్టర్ భరత్ నారాయణ, హెల్త్ ఎడ్యుకేటర్ వెంకటేశ్వర్లు ప్రజలకు సూచించారు. స్థానిక బాపూజీనగర్, పవర్ హౌస్ రోడ్ నందు గురువారం కుష్ఠ వ్యాధిగ్రస్థులని గుర్తించే కార్యక్రమ ఇంటింటి సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జూలై 18వ తేది నుండి ఆగస్టు 2వ తేది వరకు "కుష్ఠువ్యాధిగ్రస్థులను గుర్తించి కార్యక్రమం" జరుగుతుందని, ఈ కార్యక్రమం లో ఆశ కార్యకర్తలు ఇంటింటికి వెళ్లి సర్వే చేస్తారని, ఈ సర్వేలో చర్మం పై స్పర్శ లేని మచ్చలు, మండమైన మెరిసే జిడ్డుగల చర్మం, చెవులపై, వీపుపై, ఎదపై నొప్పిలేని బోడిపెలు, కనురెప్పల వెంట్రుకలు రాలిపోవడం మరియు మూతపడకపోవడం, అర చేతులు, అరికాళ్లలో స్పర్శ కోల్పోవడం, కాళ్ళు చేతులు తిమ్మిర్లు కలిగి ఉండడం, చల్లని లేదా వేడి వస్తువులు జరిపోవడం, కాళ్లకు చెప్పులు జరిపోవడం, చేతివేళ్ళు, కాలివేళ్ళు వంకర్లు తిరిగి అంగవైకల్యం రావడం వంటి లక్షణాలు వున్నవారిని గుర్తించి వారిని ఆసుపత్రికి పంపించి డాక్టర్ గారిచే నిర్ధారించి వారికి 6 నెలలు పాటు ఎం డి టి మందులు ఉచితంగా ఇస్తారని తెలిపారు. ఈ కార్యక్రమం లో ఏ యన్ ఎం మరియు ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

## సభ్యత్వ నమోదుకు శ్రీకారం చుట్టిన అరవ శ్రీధర్

**రైల్వేకోడూరు, సూర్య వాస్తవం:** రాష్ట్ర జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ సేవకు సైనికుడని పనిచేస్తానని రైల్వేకోడూరు శాసనసభ్యులు అరవ శ్రీధర్ అన్నారు. గురువారం రైల్వేకోడూరు పట్టణంలోని టోల్ గేట్ వద్ద జనసేన క్రియా శీలక సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని శాసనసభ్యులు ఆరవ శ్రీధర్ లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనసేన సభ్యత్వ నమోదులో 500 కడితే ఐదు లక్షల పైగా ప్రమాద బీమా లభిస్తుందని ఆయన అన్నారు. రాష్ట్ర చరిత్రలో మొట్టమొదటిసారిగా సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని తమ నాయకుడు పవన్ కళ్యాణ్ ఏర్పాటు చేశారని అన్నారు. అదేవిధంగా రాష్ట్రంలో అభ్యర్థులను నిలబెట్టి అన్నిచోట్ల గెలిపించడంలో పవన్ కళ్యాణ్ కృషి ఎనలేనిదని రాష్ట్రంలోని ప్రతి నియోజకవర్గంలో పవన్ కళ్యాణ్ నాయకత్వాన్ని అన్ని వర్గాల వారు కోరుకుంటున్నారని అందుకు నిదర్శనమే గత ఎన్నికలలో ప్రజలు ఇచ్చిన తీర్పు అమోఘమని అన్నారు.

# కుప్పంను ఎడ్యుకేషనల్ హబ్‌గా చేసేందుకు చర్యలు : కలెక్టర్





**కుప్పం, సూర్య వాస్తవం:** కుప్పంను ఎడ్యుకేషనల్ హబ్ గా తయారు చేయడానికి చర్యలు చేపట్టడం జరుగుతున్నదని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ పేర్కొన్నారు. గురువారం కుప్పం ఎంపిడిఓ కార్యాలయంలో నియోజకవర్గ పరిధిలో ప్రజా వినతుల స్వీకరణ పరిష్కార వేదిక కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఎం ఎల్ సి కంచర్ల శ్రీ కాంత్, జిల్లా జాయింట్ కలెక్టర్ పి.శ్రీనివాసులు, కడా ప్రాజెక్టు డైరెక్టర్ వికాస్ మర్మత్, డ్వామా పీడీ ఎన్.రాజ శేఖర్,కుప్పం ఆర్‌డిఓ శ్రీనివాసులు ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. ఈ కార్యక్రమం అనంతరం పాత్రికేయులతో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కుప్పంను ఎడ్యుకేషనల్ హబ్ గా తీర్చిదిద్దేందుకు చర్యలు చేపట్టడం జరిగిందన్నారు. ఇందులో భాగంగా కేంద్రీయ విద్యాలయం స్థాపన, కృషి విజ్ఞాన కేంద్రం ఏర్పాటుకు అవసరమైన భూమిని పరిశీలించడం జరుగుతోందన్నారు. కుప్పం నియోజకవర్గ పరిధిలో ప్రజల సమస్యల పరిష్కారానికి స్థానికంగా ప్రజా వినతుల స్వీకరణ పరిష్కారం కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రధానంగా రెవిన్యూ సమస్యలకు సంబంధించి వినతులు అందుతున్నాయని, వీటితో పాటు సామాజిక పెన్షన్, గృహ నిర్మాణం, మౌలిక వసతుల కల్పన, తదితర సమస్యలకు సంబంధించి వినతులు వస్తున్నాయన్నారు. ఈ వినతులను 15 రోజులు గడువులోపు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించడం జరిగిందన్నారు. జిల్లా యంత్రాంగం తరఫున జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్ లు క్షేత్ర స్థాయిలో సమస్యల పరిష్కారంలో ప్రగతిని సమీక్షించడం జరుగుతుందన్నారు. మండల, డివిజన్ పరిధిలో పరిష్కారమయ్యే సమస్యలను ఆయా స్థాయిలోనే పరిష్కరించడం జరుగుతుందని, మండల, డివిజన్ స్థాయిలో పరిష్కారం కానివి జిల్లా స్థాయిలో పరిశీలించి పరిష్కరించడం జరుగుతుందన్నారు. ప్రతి 15 రోజులకు ఒక సారి కుప్పం నియోజకవర్గంలో పర్యటించి సమస్యల పై సమీక్షించడం జరుగుతుందని, రానున్న 6 నెలల్లో సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమం లో డిఆర్డిఏ, హౌసింగ్ పిడి తులసి, పద్మనాభం,నాయకులు పి ఎస్ మునిరత్నం, డా.సురేష్ నియోజక వర్గ,మండల స్థాయి అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## మూడు రోజుల పాటు వైఎంఆర్ కాలనీ సాయినాథాలయంలో గురు పౌర్ణమి మహోత్సవాలు



**ప్రొద్దుటూరు, (సూర్య వాస్తవం):** ఆషాడ మాస పౌర్ణమి ని గురు పౌర్ణమి పేరుతో నిర్వహించుకోవడం పూర్వం నుండి వస్తున్న ఆనవాయితీ. ఈ క్రమంలో ఈ నెల 21వ తేదీ ఆదివారం ఆషాడ శుద్ధ పౌర్ణమి సందర్భంగా గురు పౌర్ణమి పర్వదినాన్ని ప్రొద్దుటూరు పట్టణంలో వైభవోపేతంగా ఈ సంవత్సరం కూడా నిర్వహించేందుకు ఆలయ కమిటీ వారు ఏర్పాట్లు చేశారు. ఈ సందర్భంగా వైఎంఆర్ కాలనీలో సాయినాథాలయంలో, రామేశ్వరంలోని సాయిబాబా దేవస్థానంలో, దొరసాని పల్లె లోని బాబా వారి ఆలయంలో, రామేశ్వరంలోని రాఘవేంద్ర స్వామి వారి ఆలయంతో పాటు, శివాలయం వీధిలోని దత్తాత్రేయ స్వామి వారి ఆలయంలోను విశేష పూజలు నిర్వహించనున్నారు. శ్రీ సాయి సేవా సంఘం వైఎంఆర్ కాలనీ సాయినాథాలయంలో 19వ తేదీ శుక్రవారం తెల్లవారు జామున 5.15 గంటలకు కాకడ హారతి, క్షీరాభిషేకము, విష్ణు సహస్రనామ పారాయణ, అలంకరణ, పూజలు, మహా మంగళ హారతి, తీర్థ ప్రసాద వినియోగం, 8 గంటలకు బాబావారి ప్రొద్దుటూరు గ్రామోత్సవం, మధ్యాహ్నం 12 గంటలకు భిక్షా హారతి, తీర్థ ప్రసాద వినియోగం, సాయంత్రం 6 గంటలకు ధూప్ హారతి, తీర్థ ప్రసాద వినియోగం, రాత్రి శేజ్ హారతి, తీర్థ ప్రసాద వినియోగం, 20వ తేదీ శనివారం తెల్లవారు జామున 5.15 గంటలకు కాకడ హారతి, క్షీరాభిషేకము, మహా మంగళ హారతి, తీర్థ ప్రసాద వినియోగం, 8 గంటలకు బాబావారి ప్రొద్దుటూరు గ్రామోత్సవం, మధ్యాహ్నం 12 గంటలకు భిక్షా హారతి, తీర్థ ప్రసాద వినియోగం, సాయంత్రం 6 గంటలకు ధూప్ హారతి, తీర్థ ప్రసాద వినియోగం, రాత్రి శేజ్ హారతి, తీర్థ ప్రసాద వినియోగం, 21వ తేదీ ఆదివారం గురు పౌర్ణమి సందర్భంగా ఉదయం 4.15 కు కాకడ హారతి, 108 కలశాల స్థాపన, గంగా జలాభిషేకం, విష్ణు సహస్రనామ పారాయణ, పుష్పాలంకరణ, పూజ, సామూహిక సాయిసత్యవ్రతములు, మధ్యాహ్నం భిక్షా హారతి, అన్నప్రసాదం, సాయంత్రం ధూప్ హారతి, బాబా వారి నగరోత్సవం, రాత్రి శేజ్ హారతి వుంటాయి. కావున భక్తులు పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాలని సాయి సేవా సంఘం వారు కోరారు.

# శాంతిభద్రతలకు విఘాతం కల్గిస్తే చర్యలు

### - జిల్లాలోని డీఎస్పీలు, అదనపు ఎస్పీలతో ఎస్పీ ప్రత్యేక సమావేశం

**అనంతపురం క్రైం (సూర్య వాస్తవం) :**శాంతిభద్రతల పరిరక్షణ విషయంలో రాజీ పడకుండా విఘాతం కల్గిస్తే చట్టపరంగా కఠిన చర్యలు చేపట్టాలని జిల్లా ఎస్పీ శ్రీ కె.వి.మురళీకృష్ణ సూచించారు. జిల్లా ఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన అనంతరం తొలిగా జిల్లాలోని డీఎస్పీలు, అదనపు ఎస్పీలతో డిపిఓలోని తన ఛేంబర్లో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ముందుగా... జిల్లాలోని తాజా పరిస్థితులను సమీక్షించారు. నేరాల నియంత్రణ, ట్రాఫిక్ క్రమబద్ధీకరణ, ప్రజల్లో భరోసా కల్గించడంలో దోహదం చేసే బేసిక్ పోలీసింగ్ ను మెరుగు పరుచుకోవాలన్నారు. బీట్లు రీ ఆర్గనైజ్ చేయాలన్నారు. ఫ్యాక్షన్ గ్రామాలపై ప్రత్యేక నిఘా వేయాలన్నారు. ప్రతీ స్టేషన్ హౌస్ ఆఫీసర్ తప్పకుండా తరుచూ గ్రామాల సందర్శన చేయాలన్నారు. ఆయా గ్రామాల్లో నెలకొన్న తాజా పరిస్థితులపై ఎప్పటికప్పుడు సమాచారం సేకరించి సమస్యలను మొగ్గ దశలో తుంచేయాలన్నారు. సిబ్బంది, అధికారులు అనే తేడా లేకుండా హోదాలు మరిచి అందరూ సమిష్టిగా పని చేయాలన్నారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలకు చట్ట పరిధిలో పరిష్కారం చూపాలన్నారు. జిల్లాలో మెరుగైన పోలీసింగ్ కు ఎలాంటి చర్యలు చేపట్టాలో ఎస్పీ దిశానిర్దేశం చేశారు. ఈసమావేశంలో అదనపు ఎస్పీలు ఆర్ విజయ భాస్కర్ రెడ్డి, జి.రామకృష్ణ, డీఎస్పీలు టి.వి.వి ప్రతాప్, జనార్ధన్ నాయుడు, బి.శ్రీనివాసులు, శివ భాస్కర్ రెడ్డి, బి.వి.శివారెడ్డి, మునిరాజ ( ఏ.ఆర్), ఎస్బీ సి.ఐ ఇందిర పాల్గొన్నారు.





## జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్.వి ని కలిసిన నూతన ఎస్పీ

**అనంతపురం క్రైం ( సూర్య వాస్తవం):**అనంతపురం కలెక్టర్ లోని జిల్లా కలెక్టర్ చాంబర్లో గురువారం నాడు మధ్యాహ్నం జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి ని జిల్లా నూతన ఎస్పీ (సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్) కెవి.మురళీకృష్ణ మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కను అందజేశారు.

## అనంతపురం రేంజ్ డి.ఐ.జిని కలిసిన జిల్లా ఎస్పీ



**అనంతపురం క్రైం ( సూర్య వాస్తవం) :** అనంతపురం రేంజ్ డి.ఐ.జి డాక్టర్ షిమోషి ని జిల్లా ఎస్పీ కె.వి.మురళీకృష్ణ గురువారం నాడు మర్యాద పూర్వకంగా కలిశారు. జిల్లా ఎస్పీగా నూతన బాధ్యతలు స్వీకరించిన అనంతరం ఎస్పీ అనంత పురం రేంజ్ కార్యాలయంకు వెళ్లి డి.ఐ.జి ని కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు.

## జిల్లా కలెక్టర్‌ని కలిసిన కడప నూతన ఎస్పీ



**కడప, సూర్య వాస్తవం:** కడప కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ శివశంకర్ లోతేటిని ఆయన ఛాంబర్ లో మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కను కడప జిల్లా నూతన ఎస్పీ వి.హర్షవర్ధన్ రాజు అందజేశారు.

## నూతన ఎస్పీని మర్యాద పూర్వకంగా కలిసిన పోలీసు అధికారులు



**అనంతపురం క్రైం ( సూర్య వాస్తవం) :** అనంతపురం జిల్లా ఎస్పీ కె.వి.మురళీకృష్ణ ని జిల్లాలోని పలువురు పోలీసు అధికారులు గురువారం నాడు మర్యాద పూర్వకంగా కలిశారు. అదనపు ఎస్పీలు ఆర్ విజయ భాస్కర్ రెడ్డి, జి.రామకృష్ణలు నూతన ఎస్పీకు పుష్పగుచ్ఛం అందజేసి జిల్లా పోలీసు కార్యాలయం వద్ద స్వాగతించారు. బాధ్యతల స్వీకరణ అనంతరం డీఎస్పీలు టి.వి.వి ప్రతాప్, బి.శ్రీనివాసులు, శివభాస్కర్ రెడ్డి, జనార్ధన్ నాయుడు, బి.వి.శివారెడ్డి, ఏ.ఆర్ డీఎస్పీ మునిరాజ, జిల్లా పోలీసు కార్యాలయం ఏ.ఓ శంకర్ మరియు సి.ఐ లు ఇందిర, షేక్ జాకీర్, రెడ్డెప్ప, క్రాంతికుమార్, ధరణీకిశోర్, ప్రతాప్ రెడ్డి, నారాయణరెడ్డి, ఇస్మాయిల్, వెంకటేష్ నాయక్, రామకృష్ణారెడ్డి, దేవానంద్, నరేంద్రరెడ్డి, మునిస్వామి, సంజీవులు, వెంకట్రామిరెడ్డి, శ్రీధర్, హరినాథ్, నాగరాజు, ఆర్ ఐ లు రాముడు, మధు, ఆర్ ఎస్ ఐ లు జాఫర్, వెంకటేశ్వర్లు, స్వామి నాయక్ , లీగల్ అడ్వయిజర్ విష్ణువర్ధన్ రెడ్డి, ఎస్పీ సి.సి ఆంజనేయ ప్రసాద్, సూపరింటెండెంట్లు, గోపికృష్ణ, ప్రసాద్, సావిత్రమ్మ, శివ, తదితరులు మర్యాద పూర్వకంగా కలిశారు

## ప్రతి ఒక్కరూ రక్తదానానికి ముందుకు రావాలి

### - జాయింట్ కలెక్టర్ కేతన్ గార్గ్

**అనంతపురం (సూర్య వాస్తవం):** అర్హులైన ప్రతి ఒక్కరూ రక్తదానానికి ముందుకు రావాలని జాయింట్ కలెక్టర్ కేతన్ గార్గ్ పేర్కొన్నారు. గురువారం అనంతపురంలోని రాఘవేంద్ర ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫార్మాస్యూటికల్ ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్ లో రక్తదాన శిబిరంను జాయింట్ కలెక్టర్ ప్రారంభించారు.ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరూ ప్రతి 3 నెలలకు ఒకసారి లేదా సంవత్సరంలో ఒకసారైనా రక్తదానం చేసి ప్రాణాలు కాపాడే ప్రయత్నంలో భాగం కావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ రక్తదానం చేశారు. జెసి నిస్వార్థ చర్య ఇన్స్టిట్యూట్ అధ్యాపకులు, విద్యార్థులలో ఉత్సాహాన్ని నింపింది. అలాగే విద్యార్థులు, సమీప గ్రామాల ప్రజలు పాల్గొని రక్తదానం చేశారు.– ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ వై.పద్మనాభ రెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ రవీంద్రారెడ్డి, అకడమిక్ డైరెక్టర్ డా.ఉమామహేశ్వర్ రావు, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ డా.వినోద్ కుమార్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డా.బి.నాగశుభ, డా.యు.వీరేంద్ర, మరియు మహిళా సాధికారత సెల్ కోఆర్డినేటర్ త్రివేణి, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ చైర్ పర్సన్ కె.భారతి, సెక్రటరీ మోహన్ కృష్ణ సిబ్బంది ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ప్రెసిడెంట్ అవార్డు గ్రహీత బిసతి భరత్, మారుతి, కిరణ్ సాయి పాల్గొన్నారు.



## ఆధునిక వ్యసాయ పద్ధతులు అనుసరించాలి :ఎమ్మెల్యే వరదరాజులరెడ్డి




ప్రొద్దుటూరు, (సూర్య వాస్తవం): స్థానిక హౌసింగ్ బోర్డు కాలనీలోని మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయంలో గురువారం ఎంపీపీ సానబోయిన శేఖర్ యాదవ్ అధ్యక్షతన మండల పరిషత్ సాధారణ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. సార్వత్రిక ఎన్నికలు ముగిసిన అనంతరం జరిగిన తొలి సమావేశం కావడంతో కార్యక్రమంలో ప్రొద్దుటూరు ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయనను ఎంపిపి శేఖర్ యాదవ్ దుశ్శాలువతో సన్మానించారు. అదేవిధంగా పలువురు సర్పంచులు, ఎంపీటీసీ లు ఆయనకు అభినందనలు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ వ్యవసాయంలో ఆధునిక పద్ధతులను, నూతన తరహా పంట విధానాలను అమలు చేసేందుకు కృషి చేయాలని అధికారులకు సూచించారు. మండల పరిధిలోని గోపవరం నక్కలదిన్నె కామనూరు నంగనూరుపల్లె గ్రామాల నందు నీటి పైపు లైనులు , కొత్తబోర్లు రోడ్లు కాలువల సమస్యలను పరిష్కరించేందుకు పనులను ప్రారంభించుటకు అంచనాలను ఆమోదించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ చైర్మన్ జేష్ఠాది శారద, మరియు మండల సర్పంచులు, ఎంపీటీసీ లు, మండల అధికారులు పాల్గొన్నారు.

## పేదలకు సాయం చేయడంలో సంతృప్తి : మంత్రి మండిపల్లి

### -మొదటి నెల జీతంలో వివాహ కానుకగా ఆర్థిక సహాయం అందజేసిన మంత్రి



**అన్నమయ్య సూర్య వాస్తవం:** పేదలకు సాయం చేయడంలో ఎంతో సంతృప్తి ఉంటుందని రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం రాయచోటి ఎస్ ఎన్ కాలనీలోని తమ పార్టీ కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి తన మొదటి నెల జీతం నుండి కొంత మొత్తం తీసి ముస్లిం మైనారిటీ కుటుంబంలో జరుగుతున్న వివాహ ఖర్చులకు కానుకగా అందజేశారు. ఈ సందర్భంగా మంత్రివర్యులు మాట్లాడుతూ పేదలకు సాయం చేయడంలో ఎంతో సంతృప్తి ఉంటుందని ప్రతి ఒక్కరూ తమ సంపాదనలో కొంత మొత్తం పేదలకు సాయం చేసి ఆదుకోవాలన్నారు. గురువారం ఉదయం 10 గంటల నుంచి తమ కార్యాలయంలో జిల్లా నలుమూలల నుంచి వస్తున్న ప్రజల సమస్యలు పరిష్కరిస్తూ వారి నుండి వినతి పత్రాలు స్వీకరించారు.

## జనసేన క్రియాశీలక సభ్యత్వాల నమోదు

**పోరుమామిళ్ల సూర్య వాస్తవం :** జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వాల నమోదు కార్యక్రమం బద్వేల్ నియోజకవర్గం లోని పోరుమామిళ్ల నూతన జనసేన పార్టీ కార్యాలయంలో కల్సపాడు, కాసినాయన, బి కోడూరు, పోరుమామిళ్ల మండలానికి సంబంధించిన క్రియాశీలక వాలంటీర్లు ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ విషయం పై నియోజకవర్గ కోఆర్డినేటర్ నంద కిషోర్ మాట్లాడుతూ 100 సంవత్సరాల చరిత్ర కలిగిన ఏ రాజకీయ పార్టీ ఇప్పటివరకు ఇటువంటి సభ్యత్వ నమోదు కార్యక్రమం చేయలేదు.మొట్టమొదటిసారిగా పార్టీ కార్యకర్తల యోగక్షేమాలకై ఆలోచించి ప్రవేశపెట్టిన విధానమే పార్టీ క్రియా శీలక సభ్యత్వ నమోదు కార్యక్రమం .ఇటువంటి విధానాన్ని తీసుకువచ్చిన జనసేన పార్టీ గౌరవ అధ్యక్షులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర డిప్యూటీ సీఎంపవన్ కళ్యాణ్ కు జనసేన పార్టీ బద్వేల్ నియోజకవర్గం తరఫున హృదయ పూర్వక ధన్యవాదాలు తెలియజేసుకుంటూ, ఇటువంటి మహా యజ్ఞం లో పార్టీ కార్యకర్తలు నాయకులు భాగస్వామ్యం అయ్యి ప్రజలందరికీ అవగాహన కల్పించి ఈ యొక్క కార్యక్రమమును విజయవంతం చేయాలని సూచించారు.కలసపాడు అధ్యక్షుడు ఈశ్వర్ రెడ్డి,కాశి నాయన మండల అధ్యక్షులు ఖలీల్ భాషా, పోరుమామిళ్ల మండల అధ్యక్షులు శీలంశెట్టి లక్ష్మయ్య, బి. కోడూరు మండల అధ్యక్షుడు శివశంకర్, జనసేన నాయకులు రమణయ్య, మధుసూదన్ రెడ్డి, ఇమ్రాన్, రఘు, మస్తాన్, పవన్, బాబు, హుస్సేన్ పాల్గొన్నారు.



## మొక్కు తీర్చుకున్న టిడిపి మైనార్టీ నాయకులు


**అనంతపురం క్రైం (సూర్య వాస్తవం):** అజ్మీర్ లో కొలువైన హజరత్ ఖాజా గరీబ్ నవాజ్ దర్గాలో గురువారం నాడు అనంతపురం తెలుగుదేశం పార్టీ మైనారిటీ నాయకులు సైఫుద్దీన్ తన మొక్కు తీర్చుకున్నారు. వారు కోరుకున్న విధంగా ఆంధ్రప్రదేశ్ సీఎం గా నారా చంద్రబాబునాయుడు, నారా లోకేష్ లు గెలుపొందడంతో దర్గాకు వెళ్లి ఈ ముక్కు చెల్లించినట్లు ఆయన పేర్కొన్నారు.



## అనంత ఎస్పీగా మురళీకృష్ణ

**(మొదటి పేజీ తరువాయి)** సేవలు అందేలా కార్యాచరణ రూపొందిస్తామని గంజాయి నియంత్రణపై చట్టపరమైన గట్టి చర్యలు తీసుకుంటామన్నారు. గంజాయి అక్రమ రవాణాదారులు, విక్రేతలు, వినియోగదారులను గుర్తించి చట్టపరంగా కఠినంగా వ్యవహరిస్తామని జిల్లా ప్రశాంతంగా ఉంచేందుకు అన్ని వర్గాల ప్రజలు సహకారం తీసుకొని శాంతిభద్రతల పరిరక్షణే ధ్యేయంగా పని చేస్తామన్నారు. నిష్పక్షపాతంగా, చట్టపరంగా వ్యవహరిస్తాం. ఎవరైనా విఘాతం కల్గిస్తే చట్టపరమైన చర్యలు ఉంటాయన్నారు. మహిళలు, చిన్నారులపై జరిగే నేరాల నియంత్రణపై దృష్టి సారిస్తామని క్షేత్రస్థాయిలో మహిళా సమస్యలను గుర్తించి తగు పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని చెప్పారు.ముఖ్యంగా మహిళలు, చిన్నారులపట్ల అనుచితంగా ప్రవర్తిం చిన వాళ్లకు... వాళ్ల యెడల నేరాలకు పాల్పడిన వాళ్లను కఠినంగా శిక్షించేలా చర్యలు చేపట్టడం జరుగుతుందనీ తెలియజే శారు. జిల్లాలో ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు స్వచ్ఛంధ సంస్థల ప్రతినిధులు, ప్రజా ప్రతినిధులు, కళాశాలల యజమానులు, పరిశ్ర మల యజమానుల సహకారం తీసుకుంటమని జిల్లాలో పని చేస్తున్న హెూంగార్డుల నుండీ పోలీసు సిబ్బంది, అధికారులు మరియు వారి కుటుంబాల సంక్షేమం పట్ల ప్రత్యేక దృష్టి సారిస్తామన్నారు. పోలీసు లకు అవసరమైన సంక్షేమ చర్యలను తీసుకొని ప్రజలతో మమేకమై మెరుగైన సేవలు అందిస్తూ పోలీసుశాఖ పట్ల విశ్వాసాన్ని, ప్రతిష్టను పెంపొందించేందుకు కృషిచేస్తాం. పోలీసులు, మీడియా కలిసి సుహృ ద్భావ వాతావరణంలో ప్రజల శ్రేయస్సుకోసం పని చేస్తామన్నారు

# 21న పుష్పగిరి ప్రదక్షినలో పాల్గొన్న అన్నమాచార్య వంశస్థుడు హరి నారాయణ చార్యులు



**చెన్నూరు సూర్య వాస్తవం:**సద్గురు శ్రీ తాళ్లపాక అన్నమాచార్య 12వ తరం వారసులు తిరుమల శ్రీవారి అన్నమయ్య సంకీర్తన కైంకర్యా పరులు హరి నారాయణ చార్యులు( తాళ్లపాక స్వామి) ఈనెల 21వ తేదీ ఆదివారం ఆచాడ మాసం పౌర్ణమి రోజు ఉదయం పుష్పగిరి క్షేత్రంలో గిరి ప్రదక్షినలో పాల్గొంటున్నట్లు పుష్పగిరి తీర్థ క్షేత్ర గిరి ధర్మ పరిరక్షణ సమితి కార్యనిర్వాహకులు ఆవుల బసిరెడ్డి, విశ్వనాథ్ రెడ్డి తెలిపారు. చెన్నూరులో గురువారం విలేకరులతో మాట్లాడుతూ తిరుమల నుంచి ఉదయం పుష్పగిరి చేరుకొని గిరి ప్రదక్షినలో పాల్గొన్న అనంతరం శ్రీ లక్ష్మి చెన్నకేశవ స్వామి. శ్రీ మల్లేశ్వర స్వామి ఆలయాలను సందర్శించి పూజలు నిర్వహిస్తారని తెలిపారు. ప్రతి పౌర్ణమి లాగానే ఆషాడ మాసం పౌర్ణమి కి ఎంతో విశిష్టత ఉందని ఇందులో భాగంగా తాళ్లపాక స్వామి గిరి ప్రదర్శనకు వస్తున్నట్లు తెలియజేశారు. గిరి ప్రదర్శనకు వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలక్కుండా అన్ని ఏర్పాట్లు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. గిరి ప్రదక్షినకు వచ్చే భక్తుల కోసం చెన్నూర్ లో ప్రత్యేక వాహనం ఏర్పాటు చేసినట్లు ఆయన తెలియజేశారు.

## రైతు, కౌలు రైతులకు, వ్యవసాయ కార్మికులకు నష్టపరిహారం చెల్లించాలి

**కాశినాయన సూర్య వాస్తవం:** వర్షా బావ ఎక్స్ పరిస్థితుల కారణంగా నష్ట పోయిన రైతు, కౌలు రైతులకు, వ్యవసాయ కార్మికులను ఆదు కొని నష్ట పరిహారం చెల్లించాలని వ్యవసాయ కార్మికసంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి అన్వేష్, నాయకులు పోలయ్య డిమాండ్ చేశారు. ఈ మేరకు కాశి నాయన మండల డిప్యూటీ తహశీల్దార్ ప్రసన్నకు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆంధ్ర ప్రదేశ్ రైతు సంఘం, వ్యవసాయ కార్మిక సంఘం కమిటీలు పిలుపు లో భాగంగా కాశి నాయన మండలంలో నష్టపోయిన రైతులకు, వ్యవసాయ కార్మికులకు నష్టపరిహారం చెల్లించాలని వినతి పత్రం సమర్పించినట్లు వారు తెలిపారు. గత ఏడాది తుఫాన్లు తో దెబ్బతిన్న పంటలకు పంటల బీమా పరిహారం రైతుల ఖాతాలలో జమ చేయాలని కోరారు. గత ఏడాది ఖరీఫ్ సీజన్లో వర్షా బావ పరిస్తితల నేపథ్యంలో పంటలు దెబ్బతినడంతో, రాష్ట్రంలోని ఉమ్మడి అనంతపురం, ఉమ్మడి కుర్నూల్ జిల్లా, నెల్లూరు, ప్రకాశం జిల్లాలో ని 103మండలాలను కరువు మండలాలుగా ప్రభుత్వం ప్రకటించిందని, 2023సంవత్సరం డిసెంబర్ నెలలో మిచాంగ్ తుఫాన్ లో రైతాంగం తీవ్రంగా నష్ట పోయారాన్నరు. ప్రకృతి వైపరీ త్యాలతో నష్ట పోతున్న రైతులను ఆదుకునేందుకు ఉచిత పంటల బీమా పథకం అమలు చేయాలని వారు కోరారు. ఈ కార్య క్రమం లో వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే చేతుల మీదుగా పోస్టర్లు విడుదల



**గుంతకల్లు, సూర్య వాస్తవం:** గుంతకల్లు పట్టణంలో ఉన్నటువంటి మాంటెస్వరి స్కూల్. యాజమాన్యం వారి ఆధ్వర్యంలో ఈనెల 20వ తారీకు ఫైడు 100 ఇంగ్లీష్ వరల్డ్ రికార్డ్ అటెండ్ బ్రిడ్జ్ చెస్ టోర్నమెంట్ సంబంధించిన పోస్టర్లను గురువారం గుంతకల్లు శాసనసభ్యులు గుమ్మనూరు జయరాం చేతుల మీదుగా పోస్టర్లు విడుదల చేశారు అనంతరం గుమ్మును రు జయరాం మాట్లాడుతూ రాబోయే రోజుల్లో మీ స్కూల్ అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని తెలియజేశారు ఈ కార్యక్రమంలో పామిడి మండల ఇంచార్జ్ ఈశ్వర్ నారాయణస్వామి స్కూలు యాజమాన్యం తదితరులు పాల్గొన్నారు.

## హాస్టల్ విద్యార్థులకు నాణ్యమైన ఆహారాన్ని అందించాలి

**గుంతకల్లు ప్రతినిధి (సూర్య వాస్తవం)**రాష్ట్రవ్యాప్తంగా ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో జులై 20 నుంచి 30 తేదీ వరకు ప్రభుత్వ హాస్టల్లో విద్యార్థుల సమస్యలు తెలుసుకోవడానికి హాస్టల్లో సందర్శనకు పిలుపునిచ్చారు ఈ సందర్భంగా గుంతకల్ పట్టణం స్థానిక బి టీ పక్కిరప్ప భవనం లో గురువారం పత్రిక విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. అనంతరం ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి వెంకట్ నాయక్ పట్టణ కార్యదర్శి అఖిల్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ బీసీ ఎస్సీ ఎస్టీ మైనారిటీ గురుకుల హాస్టల్ల సమస్యల పరిష్కారం కొరకు ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో జులై 20వ తేదీ నుంచి 30వ తేదీ వరకు రాష్ట్రంలో 26 జిల్లాలలో హాస్టల్లో విద్యార్థుల వద్ద నుండి సమస్యలను సేకరించి వాటి పరిష్కారం కోసం ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ హాస్టల్లో మూతపడ్డాయని మూతబడిన హాస్టల్లో వెంటనే తెరవాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా చాలా హాస్టల్లో శీతలా వ్యవస్థలోకి చేరాయి వాటి మరమ్మతులు చేయాలని, పూర్తిగా శిథిలావస్థకు చేరుకున్న హాస్టల్ లను నూతన భవనాలు ఏర్పాటు చేయాలని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ హాస్టల్లో చదువుతున్న విద్యార్థులకు మెస్ చార్జీలు కాస్మోటిక్ చార్జీలు పెంచాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ బీసీ ఎస్సీ ఎస్టీ మైనారిటీ గురుకుల కస్తూర్బా పాఠశాలలో సీట్ల సంఖ్యను పెంచాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అలాగే ప్రభుత్వ హాస్టల్లో చదువుతున్న విద్యార్థులకు ట్రంకు పెట్టలు ఇవ్వాలని అదేవిధంగా చాలా హాస్టల్లో విద్యార్థులకు కనీసం స్నానపు గదులుగాని టాయిలెట్స్ కూడా లేకుండా ఉన్నాయన్నారు.

# అభివృద్ధి సంక్షేమం రెండు కళ్లలాంటివి : మంత్రి మండిపల్లి

-మైనారిటీ పెద్దలు ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి

-నేను మంత్రిని కాను ఎమ్మెల్యేని కాను ప్రజాసేవకున్ని

-మైనారిటీల సమస్యలను పరిష్కరిస్తా మంత్రి మండిపల్లి






**అన్నమయ్య సూర్య వాస్తవం:** అన్నమయ్య జిల్లా రాయచోటి పట్టణంలోని జామియా మసీద్ వద్ద మైనారిటీ హక్కుల పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో రాష్ట్ర రవాణా, క్రీడా, యువజన శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి కి సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన మంత్రి రాంప్రసాద్ రెడ్డిని ముస్లిం మైనార్టీలు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా అక్కడ ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడాతు రాయచోటి మత సామరస్యానికి ప్రతీక అని ఆయన అన్నారు. సీఎం చంద్రబాబు నాయుడు సహకారంతో రాయచోటి నియోజవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చెందేలా కృషి చేస్తానన్నారు. ఎలక్షన్ ప్రచారంలో తాను ఇచ్చిన మాట ప్రకారం కొత్తపల్లిలో ముస్లిం మహిళల కోసం అత్యాధునిక వసతులతో మెటర్నటీ హాస్పిటల్, ముస్లిం మహిళా విద్యార్థి నీల్ల కోసం మహిళా ప్రభుత్వ జూనియర్ కాలేజీని నిర్మించి ఇస్తామని పేర్కొన్నారు,అలాగే కొత్తపల్లెలో బీడీ కార్మికులు కోసం ఏర్పాటు చేసిన %జుూ×% హాస్పిటల్ ను గత ప్రభుత్వం శ్రీకాంత్ రెడ్డి అవసరంలేని చోటికి మార్చారు అని మంత్రి మండిపల్లికి ఫిర్యాదు చేయగా.. ఆయన స్పందిస్తూ హాస్పిటల్ ను కూడా కొత్తపల్లికి తీసుకురావడానికి ప్రయత్నం చేస్తానని హామీ ఇచ్చారు.. కొత్తపల్లిలో అన్ని విధాల అభివృద్ధి చేస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ యువ నాయకుడు మండిపల్లి రాహుల్ రెడ్డి గారు, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి గాజుల కాదర భాష, జామియా మసీద్ కమిటీ అధ్యక్షులు పజిలీ ఇలాహి, ప్రభుత్వ సర్కాజీ షర్ఫుద్దీన్, మత గురువు గౌస్ మొయిద్దిన్, జామియా మసీదు కమిటీ సభ్యులు, రాహుల్ అమిథ్, జమితుల్మాయి హింద్ అధ్యక్షులు ఇందాద్, మియా జాన్, మూసా, హసన్ భాష, వతన్ నిషార్, ఖాదర్ హుస్సేన్, గయాజు భాష, జావీద్, యూసుఫ్, అబ్దుల్ ఖాదీర్, షగిర్ పెద్దు ఎత్తున పాల్గొన్నారు.

# తెలుగుదేశం పార్టీ అరాచకాలకు అడ్డుకట్ట వేయండి

-మేయర్ మహమ్మద్ వసీం



**అనంతపురం (సూర్య వాస్తవం)** :తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నెల రోజుల్లోనే రాష్ట్రంలో శాంతిభద్రతలు పూర్తిగా క్షీణించాయి అనడానికి వరుసగా జరుగుతున్నటువంటి దారుణాలే నిదర్శనమని అనంతపురం నగర మేయర్ మహమ్మద్ వసీం విమర్శించారు. గురువారం అనంతపురంలోని ఆయన క్యాంపు కార్యాలయంలో కార్పొరేటర్లు సైఫుల్లా బేగ్, కమల్ భూషణ్, వైఎస్సార్ సీపీ నాయకులు చింతకుంట మధు, కాకర్ల శీనా తో కలిసి ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ అరాచకాలకు అడ్డు అదుపు లేకుండా పోతోందని వాటికి అడ్డుకట్ట వేయాల్సిన బాధ్యత ముఖ్యమంత్రిపై ఉందన్నారు.తెలుగుదేశం పార్టీ నాయకుల దాడుల్లో గాయపడినటువంటి వైఎస్ఆర్సిపి నాయకులను, కార్యకర్తలను పరామర్శించడానికి వెళుతున్నటువంటి ఎంపీ మిథున్ రెడ్డి పై పుంగనూరులో తెలుగుదేశం నాయకులు దాడి చేయడం అప్రజా స్వామికమన్నారు. ఒక ఎంపీకే రక్షణ లేకుంటే ఇక సాధారణ పౌరు లకు ఈ ప్రభుత్వం ఏమాత్రం రక్షణ కల్పిస్తుందో ఆలోచించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఎంపీ మిథున్ రెడ్డి మాజీ ఎంపీ రెడ్డెప్ప ఇంట్లో వైసీపీ నేతలతో సమావేశం నిర్వహిస్తుండగా తెలుగుదేశం కార్యకర్తలు రాళ్లతో దాడులు చేస్తున్న అక్కడ ఉన్నటువంటి పోలీసులు ఏమి చేస్తున్నారని మేయర్ వసీం ప్రశ్నించారు. వాహనాలకు నిప్పు పెట్టి రణరంగాన్ని తలపిస్తున్న చూస్తూ ఊరుకున్నారంటే ఇందులో ప్రభుత్వ పెద్దల హస్తం ఉందని అనుమానం వస్తోందని విమర్శించారు వినుకొండలో వైసీపీ మైనార్టీ యువ నాయకుడిని నడిరోడ్డులో కత్తులతో కిరాతకంగా నరికి చంపారంటే రాష్ట్రంలో శాంతి భద్రతలు క్షీణించాయనడానికి ఇంతకంటే దారుణం మరొకటి లేదన్నారు. వీడియోలను సామాజిక మాధ్యమాల్లో చూస్తుంటే ఒళ్ళు గగుర్పాటు తోందని, అందరినీ కలిసి వేసింది అన్నారు. గత నెల రోజులుగా రాష్ట్రంలో జరుగుతున్నటువంటి దాడులు, అత్యాచారాలు, హత్యలు, కిడ్నాప్ లకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు , ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ , హెూం మంత్రి అనిత సమాధానం చెప్పాలన్నారు. వైయస్సార్ ప్రభుత్వం హయాంలో గత ఐదేళ్లలో రాష్ట్రంలో ప్రశాంతంగా పరిపాలన అందిస్తే తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజల సమస్యలను వదిలేసి రాష్ట్రంలో వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తల మీద దాడులు చేసే వాటికే ఎక్కువ ప్రాధాన్యత ఇస్తున్నారా అన్న అనుమానం కలుగుతోందన్నారు. రాష్ట్రంలో జరుగుతున్నటువంటి వరుస సంఘటనలతో మనం ఆంధ్రప్రదేశ్ లోనే ఉన్నామా అన్న పరిస్థితులు ఉన్నాయని తక్షణమే శాంతి భద్రతలను అదుపులోకి తీసుకొని రావాలని మేయర్ వసీం సూచించారు.

## గ్రామీణ ప్రాంత యువకులకు ఉచిత శిక్షణ తరగతులు

**రాయచోటి సూర్య వాస్తవం:** కెనరా బ్యాంక్ గ్రామీణ స్వయం ఉపాధి సంస్థ గర్ల్స్ ఐటిఐ కాలేజ్ ప్రక్కన తిరుపతి రోడ్డు కడప వారి ఆధ్వర్యంలోవారి ఆధ్వర్యంలో ఏసి రిపేర్స్, సెల్ ఫోన్లు రిపేర్లు మరియు ఫోటో గ్రఫీ మరియు వీడియో గ్రఫీ లపై గ్రామీణ యువకులకు (అన్నమయ్య మరియు కడప జిల్లాల) ఆగస్టు :1 నుంచి 30 రోజుల పాటు ఉచిత శిక్షణ తరగతులు నిర్వహించనున్నారు. 18 సంవత్సరాల నుంచి 45 సంవత్సరాల వయస్సు కల గ్రామీణ నిరుద్యోగ యువకులు పై శిక్షణా కార్యక్రమాలకు అర్హులు. గ్రామీణ ప్రాంతాల యువకులకు ప్రాధాన్యత ఇవ్వబడునన్నారు.


పులివెందుల, వైజాగ్, అనంతపురం, హిందూపురం పట్టణాల్లో నిర్మిస్తున్న ఏపి హౌసింగ్ గృహాలకు,
మా బ్రిక్స్ సరఫరా చేశాము. మరియు పులివెందుల మెడికల్ కళాశాల భవనాల నిర్మాణానికి మా బ్రిక్స్(ఆర్‌బిఐ) ను
సరఫరా చేశాము. గన్నవరం, రేణిగుంట ఇంటర్‌నేషనల్ ఎయిర్‌పోర్టు కాంపౌండ్ వాల్ నిర్మాణానికి, మరియు
కడప ఎయిర్‌పోర్టు పార్కింగ్ టైల్స్‌కు సరఫరా చేశామని తెలుపుటకు సంతోషిస్తున్నాము. కాంక్రీట్ బ్రిక్స్,
53 గ్రేడ్ ఓపిసి సిమెంట్‌తో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో
అధునాత సాంకేతిక పరిజ్ఞాంతో కూడిన మిషనరీతో మా వద్ద రోజుకు 50 వేల నుండి లక్ష బ్రిక్స్
పటిష్టమైన (3x4x9)-(6x8x12)-(6x8x16) (4x8x12)-(4x8x16) ఇంటర్ లాకింగ్ బ్రిక్స్, పార్కింగ్ టైల్స్,
పెవర్ బ్లాక్స్, కాంపౌండ్ వాల్ ప్లేట్స్, పోల్స్ తయారు చేసి మీరు కోరిన ప్రదేశానికి సప్లై చేయబడును.
ట్రాన్స్‌పోర్టు, లోడింగ్ అన్ లోడింగ్ సౌకర్యం కలదు. ఇంకా నిర్మాణ పనులకు కావలసిన మెటీరియల్
సెంటరింగ్, బార్బెండింగ్, స్టీల్ వర్క్ మరియు మ్యాన్ పవర్ సప్లై సౌకర్యము కలదు.
బ్రిక్స్ కావాల్సిన వారు
ఈ క్రింది నెంబర్లకు సంప్రదించండి.
సెల్ : 7672042522, 8500425222,
8500425111 .
Interlocking
Pavers
ఇట్లు మీ....
RBI
BRICKS
RELIABLE BRICK INDUSTRIES
మొగల్ ఇర్షాద్ బేగ్
కదిరి
సెల్ : 76720 42522, 85004 25222,
85004 25111

Truth of News
సూర్య వాస్తవం
http://www.suryavastavam.in
శుక్రవారం
19 జూలై 2024




# స్థానిక మొబైల్ యజమానుల పొట్టకొడుతున్న మార్వాడీలు

**- మొబైల్స్ స్పేర్స్ హెూల్ సేల్ లో వ్యాపారం అంటూ మొబైల్ అసోసియేషన్ తో ఒప్పందం**

**- చేసేది రిటైల్ వ్యాపారం - అమాయక వినియోగదారులే వారి టార్గెట్**

**- అనంతపురం మొబైల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమం**

**అనంతపురం, సూర్య వాస్తవం:** అనంతపురం నగరంలోని కమలానగర్ మొబైల్స్ షాప్ కి ప్రసిద్ధి..... ఇక్కడ ఎంతోమంది మొబైల్స్ వ్యాపారం చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. ఎక్కడినుండో ఇతర రాష్ట్రాల నుండి వలస వచ్చి మార్వాడీలు కూడా మొబైల్ ఫోన్లు స్పేర్స్ సంబంధించి వ్యాపారాలు చేస్తున్నారు. .... అయితే మొబైల్ అసోసియేషన్ తో హెూల్సేల్ లో వ్యాపారం చేసుకుంటామని.... మొబైల్ సర్వీసింగ్ లో వ్రేలు పెట్టబోమని ఒప్పందం కుదుర్చుకొని ఇప్పుడు ఏకంగా రిటైల్ వ్యాపారం చేస్తూ మొబైల్ సర్వీసింగ్ కూడా చేస్తుండడంతో మార్వాడీలు స్థానికేతురుల పొట్ట కొడుతున్నారని ఓ మార్వాడి కి సంబంధించిన పటేల్ మొబైల్ షాప్ దగ్గర అనంతపురం మొబైల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డిగ్రీలు చదువుకొని ఉద్యోగాలు రాక కృంగిపోతున్న యువతను వారికి మొబైల్ ఫోన్స్ సర్వీసింగ్ లో శిక్షణ ఇచ్చి వారికి జీవనోపాధి కల్పిస్తున్నామని. ఎక్కడినుండో వచ్చి వీరు అసోసియేషన్ నియామాలకు విరుద్ధంగా వ్యాపారాలు సాగిస్తున్నారన్నారు. అమాయక వినియోగదారులను నకిలీ స్పేర్స్ తక్కువ ధరకు అంటగడుతున్నారనీ మొబైల్ స్పేర్ పార్ట్స్ తయారీ కేంద్రం వీధి గుప్పట్లో పెట్టుకొని తక్కువ ధరకే నాసిరకం స్పేర్స్ తో కస్టమర్లను జేబులకు చిల్లు వేస్తూ బురిడీ కొట్టిస్తున్నారన్నారు. ఇటువంటి వారి పై తక్షణమే అధికారులు చర్యలు తీసుకొవలని వారు కోరుకుంటున్నారు.

